# ఖమ్మం వైద్యారోగ్య శాఖపై

# ఈడీ నజర్..?



## ఖమ్మం ఎన్‌హెచ్‌ఎం నిధులతో పాటు పలు ఆరోపణలపై నిఘా..?

**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం జిల్లా వైద్యారోగ్యశాఖలో అక్రమాలు జరిగాయంటూ పలు అంశాలపై అందిన అనేక ఫిర్యాదుల మేరకు తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్, అవినీతి నిరోధక శాఖ, రాష్ట్ర ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) దృష్టిసారించి నట్టు విశ్వసనీయంగా తెలిసింది. ఇప్పటికే ఆ శాఖలోని వివిధ పథకాలకు సంబం ధించిన నిధులు దుర్వినియోగం అయ్యా యంటూ ఇదే శాఖకు చెందిన యూనియన్ నాయకులు, మరికొంత మంది పలు దఫాలుగా రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఖమ్మం వైద్యారోగ్య శాఖలోని ఆరోపణలు వస్తున్న వివిధ అంశాలపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నట్టు తెలుస్తోంది. ముఖ్యంగా ఈడీ విచారణ అంతర్గతంగా జరుగుతున్నట్టు చర్చ జరుగుతోంది. ఏకకాలంలో అవినీతి నిరోదక శాఖ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈ విచారణకు గతంలోనే ఆదేశాలు జారీ చేశారని తెలుస్తోంది.

**ఫిర్యాదుల వెల్లువ...?**

జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి కార్యాలయం అవినీతికి అడ్డాగా మారిందనీ, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారినీ తన కోటరీ ద్వారా ప్రైవేట్ హాస్పిటల్స్ నుండి వసూళ్లకి పాల్పడుతూ ప్రైవేట్ హాస్పిటల్స్ ప్రజల వద్ద నుండి చేసే దోపిడీనీ అదుపు చేయకుండా తన వాటా తను తీసుకొని ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేశారంటూ పలుమార్లు ఫిర్యాదులు వెళ్లాయి. హైదరాబాద్ నుండి వచ్చే అధికారులకు 2019 నుండి 2023 వరకు ఇప్పటి వరకూ హెరీటల్ రూమ్స్‌కి, భోజనాలకు కొన్ని లక్షల రూపాయలు ఖర్చు పెట్టారనే అంశానికి సంబంధించి విచారణ జరుగుతున్నట్టు తెలుస్తోంది. 2019 నుండి 2023 వరకు ఎన్‌హెచ్‌ఎం (జాతీయ ఆరోగ్య మిషన్) ఫండ్స్ ఎన్ని వచ్చాయి. దేనికి ఎంత ఖర్చు పెట్టారు. ఈ నిధుల దుర్వినియోగంపై విచారణ చేయాలంటూ అదే శాఖకు చెందిన కొందరు ఈడీ, అవినీతి నిరోదక శాఖకు లేఖల ద్వారా పలు సందర్భాల్లో ఫిర్యాదులు చేసిన నేపథ్యంలో ఈడీ విచారణ జరుగుతున్నట్టు ప్రచారం జరుగుతోంది. దీంతో పాటు ఎన్‌హెచ్‌ఎం ప్రోగ్రాం ఆఫీసర్స్ టూర్ ప్రోగ్రాం వివరాలు, జిల్లా మలేరియా అధికారిగా పనిచేసిన సంధ్య వాహనం పెట్టకుండానే గత రెండు సంవత్సరాలుగా డబ్బులు డ్రా చేసిన అంశంపై సమగ్రంగా విచారణ జరుపుతున్నట్టు ప్రచారం జరుగుతోంది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తన సొంత వాహనాన్ని బినామీ పేరుతో ఆర్ బీ ఎస్ కే స్కీంలో గత నాలుగు సంవత్సరాలుగా నడిపిస్తూ వాహనం తిరగకుండానే బిల్లులు డ్రా చేస్తున్నట్టు ఫిర్యాదు చేశారు. కోవిడ్ టైంలో వచ్చిన బడ్జెట్ 2019 నుండి2022 వరకు ఏ ఏ పరికరాలు కొన్నారు, దేనికి ఎంత ఖర్చు పెట్టారు అనే దానిపై ఇలా పలు అంశాలపై వస్తున్న ఆరోపణలకు సంబంధించి లోతైన విచారణ జరుగుతున్నట్టు విశ్వసనీయ సమాచారం. కోవిడ్ సమయంలో రెమిడిసీవర్ ఇంజక్షన్లు అమ్ముకున్నట్టు కూడా ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో మరింతలోతుగా విచారణ జరపాలని ఫిర్యాదు దారులు తమ లేఖలో పేర్కొన్నారు. 2019 నుండి జరిగిన కాంపిషనెట్ అపాయింట్ మెంట్ లో అర్హత లేని వారికి ఉద్యోగాలు ఇచ్చిన విషయాలపైన, ఓ యూనియన్ నాయకుని టార్గెట్ చేస్తూ కక్ష సాధింపులకు పాల్పడుతూ రెండేళ్లకు పైగా ఇబ్బందులకు గురిచేస్తున్నారంటూ వస్తున్న ఆరోపణలపై ఈడీ విచారణకు దిగినట్టు ఆ శాఖలోని ఉద్యోగుల్లో చర్చ జరుగుతోంది.




**ఖమ్మం ఎన్‌హెచ్‌ఎం డీపీఓగా మేకల దుర్గ**

నేషనల్ హెల్త్ మిషన్ ఖమ్మం జిల్లా ప్రోగ్రాం అధికారిగా భద్రాద్రి కొత్తగూడెం డీఎంహెచ్ఓ కార్యాలయ డీపీవోగా విధులు నిర్వహిస్తున్న మేకల దుర్గను ఖమ్మం బదిలీ చేశారు. హార్మోని కన్సల్టెన్సీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పన్నగేంద్రరావు ఈ మేరకు శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన నిర్వహించే విధుల్లో భాగంగా చేపట్టిన బదిలీల్లో ఇప్పటి వరకు ఖమ్మం జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో ఎన్ హెచ్‌ఎం డీపీవోగా ఇప్పటి వరకు విధులు నిర్వహిస్తున్న నిలోహనను ములుగు జిల్లా డీఎంహెచ్ఓ కార్యాలయానికి బదిలీ చేశారు. కాగా ఖమ్మం ఎన్‌హెచ్‌ఎంలో అవినీతి జరిగిందంటూ రాష్ట్ర ఉన్నతాధికారులకు అనేక ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఇప్పటికే ఎన్‌ఫోర్స్‌మెంట్, అవినీతి నిరోదక శాఖలు ఈ శాఖపై దృష్టిపెట్టి విచారణ జరుపుతున్నట్టు వస్తున్న వార్తల నేపథ్యంలో ఈ బదిలీల వ్యవహారం చర్చకు తెరలేపింది. అనేక సార్లు ఫిర్యాదులు అందిన నేపథ్యంలోనే అధికారుల బదిలీల అంశం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇదిలా ఉండగా బదిలీలపై రాష్ట్ర ఉన్నతాధి కారులతో పైరవీలు చేయించుకుం టున్నారన్న టాక్ వినిపిస్తోంది. కాగా అధికారుల బదిలీలతో సొంత శాఖలో చర్చ జరుగుతోంది. రెండు రోజులుగా ఈ శాఖలో బదిలీల ప్రక్రియ కొనసాగుతోంది.

# కాంగ్రెస్ రైతు పక్షపాత ప్రభుత్వం




**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్ ప్రతినిధి**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని రైతుల కళ్ళల్లో ఆనందం నింపాలన్నదే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ అన్నారు. రైతు సంబరాల్లో భాగంగా గురువారం ఆయన ఖమ్మం మార్కెట్ లో దిగుమతి శాఖ అధ్యక్షులు దిరిశాల చినవెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో, రఘునాథ పాలెం మండలం శివాయిగూడెం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూక్యా బాలాజి నాయక్ ఆధ్వర్యంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ తో కలిసి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....నేడు అన్నదాతల ఖాతాల్లో రుణమాఫీ సొమ్ము జమకావడం తెలంగాణ రైతన్న చరిత్ర లో సువర్ణక్షరాలతో లిఖించాల్సిన రోజని రైతుల కళ్ళల్లో ఆనందాన్ని నింపిన రేవంత్ రెడ్డి గారు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండి తెలంగాణ రాష్ట్రాన్ని సుభిక్షం గా ఉంచి అభివృద్ధి పథంలో న డి పి య్ా ల ని ్ౖ తు ల ం ద ్ ం ఆశీర్వదించారు కాంగ్రెస్ నాయకులు మాట్లాడూ మాపై నమ్మకం తో అధికార పిఠాన్ని ఇచ్చిన యావత్ తెలంగాణ రాష్ట్ర రైతన్న ఋణం తీర్చుకునే శుభతరుణం ఈ రోజని ఆనందం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమములో వీరితో పాటు మార్కెట్ కమిటీ మాజి ఛైర్మెన్ మానుకొండ రాధకిషోర్, కార్పొరేటర్ మలీదు జగన్, కొప్పెర ఉపేందర్, గుత్తా వేంకటేశ్వరరావు, సాదే శంకర్, తల్లాడ రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.